https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 32 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం,అక్టోబర్,31, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్,30: మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ. 50 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ భూ లావాదేవీల్లో లగ్జరీ కార్లు లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ వ్యవహారంపై పోరాడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారాల్లో కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉందంటూ ఆరోపణలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భూముల అంశాలనూ ప్రస్తావించారు. పద్మాలయ స్టూడియోస్, లాంకో భూముల కేసులను అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరిష్కరించలేదని కేసీఆర్, హరీశ్‌రావును ప్రశ్నించారు. హరీశ్‌రావు మామ హన్మంతరావుపై కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు చేశారు. ప్రభుత్వ భూములను విక్రయించి వచ్చిన నిధులను విద్య, సాగునీరు, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే ఆలోచన లో ఉన్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయ ప్రతిపాదనలను పరిశీలించి, ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తిస్తుందని తెలిపారు. మియాపూర్ తీర్పుపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని, అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.



"ఢిల్లీ ర్యాలీకి ప్రజలు రాకుండా అడ్డంకులు"

కేంద్రంపై రాహుల్ ఆరోపణలు..

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ప్రతిపక్ష ఇండియా కూటమి నవంబర్ 1న భారీ ర్యాలీని తలపెట్టింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దాదాపుగా 10 లక్షల మంది ర్యాలీకి హాజరవుతారని చెబుతున్నారు. ఇదిలా ఉంటే, ఇతర రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వస్తున్న ప్రజల్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ ఆరోపణలు చేశారు. ఉత్తర్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, సామాన్య ప్రజలు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. రాంలీలా మైదాన్‌లో జరిగే కార్యక్రమానికి ఎంతమంది వస్తారు, వారిలో ఎంతమందిని అడ్డుకుంటున్నారో గమనిస్తే దేశంలో ప్రస్తుతం ఏం జరుగుతుందో అర్థమవుతుందని ఆయన అన్నారు. కోట్లాది మంది ఓటు హక్కును కోల్పుతున్నారనే ఆవేదన ప్రజల్లో ఉందని, దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని చెప్పారు. అదానీ, అంబానీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌లకు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ ప్రయత్నాలు జరుగుతున్నా యని సంచలన ఆరోపణలు చేశారు. ఇది వేర్వేరు నిరసన కార్యక్రమం కాదని, ఒకే ఉద్యమమని ఆయన అన్నారు. మొత్తం ప్రతిపక్షం ఈ పోరాటంలో పాల్గొంటుందని చెప్పారు. నిరసన తెలియజేయా లనుకునే ప్రతీ ఒక్కరూ రాంలీలా మైదాన్‌కు రావచ్చని చెప్పారు.

హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో భారీ వర్షం



హైదరాబాద్,అక్టోబర్,30: నగర వాసులను ఎట్టకేలకు భారీ వర్షం పలకరించింది. అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో శుక్రవారం(అక్టోబర్ 30వ తేదీ) సాయంత్రం సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. గచ్చిబౌలి,, హయత్‌గర్, ఎల్బీనగర్, పీర్జాదిగూడలో భారీ వర్షం కురిసింది. ఇంకా తుర్కయంజాల్, మన్నెగూడ, రాగన్నగూడ, మణికొండ, నాగారం తదితర ప్రాంతాల్లో కూడా భారీ వర్షం పడుతోంది. అంతేకాకుండా ఈసీఐఎల్, కుషాయిగూడ, నేరేడుమెట్ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం కురవడంతో వాహనదారులకు ఇబ్బంది దులెదుర్కొంటున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ఏరియాల్లో భారీ వర్షం కురుస్తోంది.



మండల సమావేశంలో పలు సమస్యలపై
గళమెత్తిన సర్పంచులు

-పలు గ్రామాల్లో నీటి సమస్యపై సర్పంచుల ఆందోళన... -బోయిన్ పల్లి తాండ బీటీ రోడ్డును నిర్మించండి... -బోయిన్ పల్లి తాండ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్... - నారాయణపేట మండల సర్వసభ్య సమావేశం సమావేశంలో...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నారాయణపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు సర్పంచులు తమ తమ గ్రామాల్లో వివిధ సమస్యలపై గళమెత్తారు. ప్రధానంగా పలు గ్రామాల సర్పంచులు మంచినీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చి వెంటనే పరిష్కరించాలని కోరారు. మంచినీటి సమస్య రోజురోజుకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

వేసవి రాకముందే మంచినీటి సమస్య ఉత్పన్నమైనట్లు ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచ్లు అధికారులకు విన్నవించారు. బోయిన్ పల్లి తాండ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ బోయిన్ పల్లి గ్రామం నుంచి బోయిన్ పల్లి తండా వరకు బీటీ రోడ్డును నిర్మించాలని కోరారు. బోయిన్ పల్లి గ్రామం నుంచి బోయిన్ పల్లి తండాకు వెళ్లే రహదారి సమస్యను పరిష్కరించి,గ్రామ ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన పంచాయతీరాజ్ ఏఈ మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణం కార్యరూపం దాల్చితే బోయిన్ పల్లి తండా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ వాటర్ సక్రంగా రావడం లేదని, దాంతో గ్రామంలో నీటి సమస్య నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊటకుంట తండా సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఏక్లాస్ పూర్ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పశువులకు పశుగ్రాసం పంపిణీ చేయాలని కోరారు. వర్ష బావ పరిస్థితులతో పశుగ్రాసం లభించడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు వివిధ సమస్యలను మండల సమావేశంలో సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి. విజయ కుమారి మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంఇఓ బాలాజీ,పంచాయతీ రాజ్ ఏఈ రమేష్ తో పాటు మండలంలోన వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మండల సమావేశంలో పాల్గొన్న సర్పంచుల్లో లక్ష్మణ్ నాయక్(బోయిన్ పల్లి తండా),వెంకట్ రెడ్డి(అప్పిరెడ్డి పల్లి),కొత్త కాపు నాగిరెడ్డి (సింగారం),చంద్రశేఖర్ గౌడ్ (ఎక్లాస్ పూర్),మసుధాకర్ రెడ్డి(అప్పక్ పల్లి),వెంకటేష్ (బోయిన్ పల్లి),రవి సర్పంచ్ (అభంగాపూర్),రామచందర్ (బండగోండ)మమత(లక్ష్మీ పూర్),రేణుక బాలు నాయక్ (వందరు గుట్ట తండా), వెంకట్ రాములు గౌడ్ (కోటకొండ),సీతా రాందాస్ సర్పంచ్(లింగంపల్లి పిల్లి గుండ్ల తండా),వెంకట్ నాయక్(ఊట కుంట తండా) లక్ష్మణ్(తిరుమలాపూర్) తదితరులు పాల్గొన్నారు.

దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది.



రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అడవి పందులు

శాయంపేట : హన్మకొండ జిల్లా, శాయంపేట మండలంలోని రైతులకు అడవి పందులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా పత్తిపాక గ్రామంలో వీటి బీభత్సం రోజురోజుకు పెరుగుతోంది. గ్రామానికి చెందిన రైతు రావుల ఇంద్రసేనారెడ్డి సాగు చేసిన రెండు ఎకరాల మొక్కజొన్న పంటను అడవి పందులు పూర్తిగా నేలమట్టం చేశాయి. రాత్రి వేళల్లో గుంపులుగా పొలాల్లోకి దూనుకొన్తున్న అడవి వందులు వంటను వీకి, తొక్కి పాడుచేస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి సాగు చేసిన మొక్కజొన్న పంట కోతకు దగ్గరలో ఉండగా ఇలా నాశనం కావడం వల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. వరుస ఘటనలతో గ్రామంలోని ఇతర రైతులు కూడా భయాందోళనకు గురవుతున్నారు. అడవి పందులు తరచూ పొలాల్లోకి రావడంతో తమ పంటలకూ ఇదే పరిస్థితి వస్తుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలను కాపాడుకోవడానికి రాత్రంతా పొలాల్లో కాపలా కాస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అడవి పందుల సమస్యను అరికట్టేందుకు సంబంధిత అటవీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మెట్రో ప్లాట్ ఫాంల వద్ద స్టీల్ గ్రిల్స్

హైదరాబాద్, : హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ప్లాట్ఫామ్ల వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మెట్రో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట కొన్ని ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి.. ఆ తర్వాత క్రమంగా అన్ని స్టేషన్లకు విస్తరించాలని చూస్తోంది. రానున్న రెండున్నర ఏళ్లలో హైదరాబాద్లోని అన్ని మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రద్దీ సమయాల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు.

దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్ఫామ్లు నిండిపోతు న్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారుఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్ఫామ్పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్ఫామ్లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్ల పొడవునా.. ప్లాట్ఫామ్పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.

ఈటల రాజేందర్ ఎంపీ పాద యాత్ర లో పాల్గొని సంఘీ భావం తెలిపిన జెపి సీనియర్ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి, మిత్రులు

హైదరాబాద్, (డీకే చాటింపు) మేడ్చల్ అసెంబ్లీని నాగరము. ... రాంపల్లి చౌరస్తాలో ఈటల రాజేందర్ ఎంపీ పాద యాత్ర లో పాల్గొని సంఘీ భావం తెలిపి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన బిజెపి సీనియర్ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి మిత్రులు , ఈ సందర్భం గా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారత్ , రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్ పై తప్పుడు ప్రచారంతో బిజెపి పై బురద జల్లడం పట్ల కాంగ్రెస్ పార్టీ బిజెపి ప్రభుత్వానికి ప్రధానికి క్షమాపణ చెప్పాలని బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి అన్నారు సోమవారం 3 గం "కు , బిజెపి అధ్యక్షులు శ్రీ రామచందర్ రావ్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర లో వేలాది గా యువత , దేశభక్తులు , బిజెపి శ్రేణులు తరలిరావాలని అన్నారు దేశానికి బిజెపి యె కాపలా గా ఉంది దేశ ప్రజల ను కాపాడుతుంది అన్నారు , కాంగ్రెస్ రాహుల్ గాంధీ దేశ ద్రోహులతో కలిసి భారత్ ను విచ్ఛిన్నం చేయాలని చూస్తుంది అన్నారు కార్యక్రమములో ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, అంజి రెడ్డి , జగన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట పిఏసిఎస్ఆధ్వర్యంలో నారాయణపేట మండలం సింగారం సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అధికారులు ప్రారంభించారు. జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడ్ కనీస మద్దతు ధర రూ. 2,461,బి గ్రేడ్ సాధారణ ధర రూ.244 ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. దీనితోపాటు ఏడు రకాల సన్న రకాలకు 500/- రూపాయలూ బోనస్ ఇస్తున్నట్టు ఈ క్రింది రకాలకు బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ సిగ్మెంట్,కేఎన్ఎమ్ 1638, డబ్ల్యూ జి ఎల్ 44, కేఎన్ఎం 7715, వీటికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమానికి లావణ్య మానిటరింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్టర్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మప్ప ఉపసర్పంచ్ సింగారం,రైతులు,సెక్రటరీ అశోక్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రేపు 'మెగా జాబ్ మేళా'

హైదరాబాద్,(డీకే చాటింపు) మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలోలి రేపు (అనగా తేదీ: 31-10-2026) కళాశాల ప్రాంగణంలో ఘనంగా 'మెగా జాబ్ మేళా' నిర్వహించబడుతోంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్ (ఐఏఎస్) విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. హొఈ జాబ్ మేళా కోసం ఇప్పటికే సుమారు 7,000 మందికి పైగా విద్యార్థులు పేర్లు నమోదు (Enroll) చేసుకున్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఇంజనీరింగ్, ఐటీ,ఫార్మా, బ్యాంకింగ్ మరియు సర్వీసెస్ రంగాశీలకు చెందిన ప్రముఖ కంపెనీలు పాల్గొన బోతు న్నాయి. ఉద్యోగార్థులైన విద్యార్థులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

మినిట్మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

కాలిఫోర్నియా: అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది.

ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని,ఇందులో ఎలాంటి అణు వార్హెడ్లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించ బోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు. మినిట్మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించ గలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టా లని అమెరికా యోచిస్తోం ది.ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇదిఒక నగరంపై పడితే 10-15కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదై పోతుంది.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శనివారం,అక్టోబర్,31, 2026

ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్పీసీ 60 శాతం, ఎల్ఎన్జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్‌గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్పీజీ, 50% ఎల్ఎన్జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్‌కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్‌తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్‌కు వస్తున్నాయి.మోదీ అదికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్టాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్‌గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్‌లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్‌పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.



కాళేశ్వరం గేట్లకు కట్టేసి కొట్టాలి

హరీష్ రావు పై ఈరవత్రి మండిపాటు

(డీకే చాటింపు, హైదరాబాద్): మాజీ మంత్రి హరీష్ రావును కాళేశ్వరం గేట్లకు కట్టేసి కొట్టాలని,గోల్కొండ కోటకు కట్టి ఊరేసినా తప్పులేదని మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ మండిపడ్డారు.హరీష్ రావు ధనదాహంతోనే కాళేశ్వరానికి ఈ గతిపట్టిందని ఆరోపించారు.ఆయన శుక్రవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు.ఎన్డిఎస్ఏ సభ్యుడు సమీర్ కుమార్ శుక్లే మేడిగడ్డపై స్పష్టమైన రిపోర్ట్ ఇచ్చారని,టెక్నికల్ కమిటీ మొదట స్టిల్లింగ్ బేస్ మరమ్మతులు చేయాలని భావించిందన్నారు. అధ్యయనం తర్వాత అసలు ప్రాజెక్టే నాణ్యత లోపంతో ఉందని భావించి ఆపేసారని గుర్తు చేసారు.బరాజ్ లు కట్టాల్సిన చోట కాకుండా మరోచోట కట్టారని, శాస్త్రీయ నిబంధనలు పాటించకుండా నిర్మించారని ఎన్డిఎస్ఏ స్పష్టంగా పేర్కొందని అనిల్ అన్నారు.బీఆర్ఎస్ చేసిన తప్పిదాలకు రేవంత్ రెడ్డిని భాధ్యుడిని చేస్తున్నారని,గేట్లు మూసివేయొద్దని ఎన్ డి ఎస్ ఏ చెప్తోందని,నీళ్ల ఎత్తిపోయాలని బీఆర్ఎస్ అంటోందని విమర్శించారు.ప్రభుత్వం ఎవరి



మాట వినాలని,ఎన్ ఎస్ ఎస్ ఏ కంటే బీఆర్ఎస్ నేతలు గొప్ప మేధావులా? అని ఈరవత్రి ఏద్దేవా చేశారు.కృష్ణా జలాలు ఏపికి తాకట్టు పెట్టింది బీఆర్ఎస్సే నని,కృష్ణా నదీపై ఏపీ కట్టిన ప్రాజెక్టులు అన్ని బీఆర్ఎస్ అధికారంలో ఉండగానే జరిగిందన్నారు.తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని,ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ తెచ్చిన కరువేనన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్ నగర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,

ఎల్బీనగర్ (డీకే చాటింపు) ఎల్బీనగర్ నియోజకవ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తిలక్ రావు,రాకేష్ ఠాగూర్,గంగపుత్ర భాస్కర్,,మామిడి జగన్నాద్ రెడ్డి,తోట రాజశేఖరరెడ్డి,దయానంద్,పార్థపు శ్రీధర్,శ్రీకాంత్,కుమార్,చిత్రం సాయి, ఆనంద్,ప్రసాద్,ప్రకాష్,వెంకట్ రెడ్డి,ఉమ మహేశ్వర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



డిగ్రీ సెమిస్టర్ పరీక్షల తేదీల పొడిగింపుకు యూనివర్సిటీ అధికారుల హామీ :ఎస్ఎఫ్ఐ బృందం వెల్లడి...

-పాలమూరు యూనివర్సిటీ ముట్టడి ధర్నా విజయవంతం...



నారాయణపేట,(డీకే చాటింపు): పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 6 నుంచి నిర్వహించనున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వెంటనే పొడిగించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పాలమూరు యూనివర్సిటీ ముట్టడి ధర్నా కార్యక్రమం విజయవంతమైంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బృందం పాలమూరు యూనివర్సిటీకి చేరుకుని విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించింది. అనంతరం యూనివర్సిటీ ఆడిట్ సెంటర్ అధికారి చంద్రకిరణ్ ను కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు.విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పరీక్షల తేదీలను పొడిగిస్తామని పాలమూరు యూనివర్సిటీ అధికారులు హామీ ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐ విద్యార్థి బృందం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బృందం మాట్లాడుతూ ఆరు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన సెమిస్టర్ పరీక్షలను కేవలం నాలుగు నెలల్లోనే



నిర్వహించాలనే నిర్ణయంతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందన్నారు. సిలబస్ పూర్తికాకుండా,పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడట మేనని వారు పేర్కొన్నారు.వెంటనే నవంబర్ 6 పరీక్షల షెడ్యూల్‌ను మార్చి, విద్యార్థులకు తగిన ప్రిపరేషన్ సమయం కల్పించాలని,సిలబస్ పూర్తయిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని కోరారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రోల్ నంబర్లు కేటాయించిన తర్వాతే పరీక్షల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థి సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని కోరారు.యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అధికారికంగా కొత్త పరీక్షల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ బృందం డిమాండ్ చేసింది.అధికారుల హామీ అమలు కాకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శి బత్తిని రామ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ రాష్ట్ర కమిటీ నాయకులు నరహరి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, నాయకులు,విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాలతో నిరసన తెలిపిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డీకే చాటింపు):వైద్యరభి శాఖ పరిధిలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నిజాంబాద్ నగరంలో వినూత్నంగా బోనాలు ఎత్తుకొని నిరసన తెలియజేశారు.
బస్టాండ్ దేవి రోడ్ దేవి మందిర్ బస్ డిపో రైల్వే స్టేషన్ మీదుగా బోనాలు ఎత్తి నినాదాలు చేస్తూ దేవి మందిర్లో తెలంగాణ ప్రభుత్వం నిరంకు శ ధోరణి వీడనాడాలని మాతను వేడుకొని బోనాల సమర్పించారు. సమ్మెలో భాగంగా ఈరోజు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ విశాల్ ను కలిసి సమస్యలను విన్నవించారు. న్యాయమైన సమ స్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డాక్టర్ విశాల్ తెలిపారు. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని దేవి మందిరంలో సమ ర్పించారు. జేపీసీ నాయకులు మహిళా ఉద్యోగులుపాల్గొన్నారు

పోచమ్మ ఆలయం పోల్స్ కూల్చివేయడం పై ఆందోళనకు దిగిన అశోక్ నగర్ బస్తీ వాసులు...

బెల్లంపల్లి (డికే చాటింపు)బెల్లంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ బస్తీ లో సింగరేణి ఏరియా ఆసుపత్రి ప్రహరీ గోడకు అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో బస్తీ వాళ్లు పోచమ్మ మైసమ్మ ఆలయం నిర్మించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం సింగరేణి సంస్థకు చెందిన ఎస్ అండ్ పీసీ వాళ్ళు బస్తీ వాసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పోళ్ళను కూల్చివేశారని బస్తీ వాసులు ఆందోళనలకు దిగారు. ఈ సందర్భంగా బస్తీ మహిళలు మాట్లాడుతూ, తాము డెబ్భై ఏళ్లుగా బస్తీలో నివసిస్తున్నామని చెత్తా చెదారాలతో ఖాళీగా ఉన్న స్థలంలో బస్తీ వాళ్లందరూ కలిసి పోచమ్మ ఆలయం నిర్మించుకొవాలని అనుకోని ఆ స్థలాన్ని చదును చేసుకొని చిన్నగా గద్దెలను నిర్మించడమైనదని, పోచమ్మ మైసమ్మ ఆలయం పోళ్లను కూల్చివేయడం మంచిది కాదని, ఈ విషయముపై సింగరేణి, ప్రభుత్వ అధికారులు,స్థానిక నేతలు తమకు సహకరించి ఆలయ నిర్మాణానికి తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



బాలసుబ్రహ్మణ్యం మృతి బాధాకరం :సీఎం రేవంత్ రెడ్డి



(డీకే చాటింపు హైదరాబాద్): రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపిఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం మృతి బాధాకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా పోలీస్ వ్యవస్థలో ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిజాంబాద్ నగరం లో రైల్వే బ్రిడ్జి పనులు- ట్రాఫిక్ నియంత్రణ





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డికే చాటింపు): నిజామాబాద్ నగరంలోని విజయ టాకీస్ సమీపంలో రైల్వే బ్రిడ్జి విస్తరణ పనులు గత వారం రోజులుగా ట్రాఫిక్ ను నియంత్రించడం పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారు. వాహనదారులకు ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో అధికారులు సమన్వయం చేసి ప్రజలు ఇక్కట్లు తొలగించారు. విజయ టాకీస్ వద్ద గల అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింది నుండి రెండు వైపులా వాహనాలు పోయే విధంగా ట్రాఫిక్ పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్లో పరిధిలోని పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ ప్రజల సౌకర్యార్థం పోలీస్ సిబ్బంది కమిషనర్ చేస్తున్న కృషికి టిఎమ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తాటి వేషం సత్యనారాయణ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర కార్పొరేషన్ వద్ద రైల్వే స్టేషన్ వద్ద అదేవిధంగా విజయ టాకీస్ దగ్గర కంటేశ్వర్లు ట్రాఫిక్ మళ్లింపు సూచికలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నవంబర్ 1న ఖిల్లా రామ మందిర్ లో కళ్యాణం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డికే చాటింపు):శ్రీ రఘునాథ ఆలయం ఖిల్లా రామమందిరం , ఇందూరులో, ప్రతినెల పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారా ముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు చైర్మన్ ముక్క దేవేందర్ ,తాటి వీరేశం, శ్రీనివాస్ లు తెలిపారు ఆదివారం, 1 నవంబర్ 2026 నాడు, నిర్వ హించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ మునకు నల్లూరి రమేష్ నిజామాబాద్ గారు రూపాయలు, 5121/- ఆన్లైన్ ద్వారా చెల్లించి కళ్యాణం కు సహక రిస్తున్న రని ఏడాది పాటు ఇస్తున్నారని తెలిపారు. ప్రతినెల కళ్యాణం నిర్వహిం చడం జరుగు తుందని కళ్యాణంలో పాల్గొనే దంపతులు 13 వేలు చెల్లించ లని వివ రించారు. పర్వత మాల లో భాగంగా ఖిల్లా రామాలయం నకు రోప్ వే నిర్మాణం పై కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఇందులో సహకరించిన స్థానిక ఎమ్మెల్యే ఎంపీ గారికి ఆదివారం రోజు సన్మానం చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆలయం చుట్టూ ఉన్న భూము లను ఎండోమెంట్ పరిధిలోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించి ఆలయ పరిధిలోకి భూములను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రంను సందర్శించిన కలెక్టర్

ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న సమీకృత సేంద్రియ సాగు విధానం పట్లఅభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డి కె చాటింపు): ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్.నవీన్ కుమార్ 'జై జవాన్ ఆగ్రో ఫార్మిం గ్' పేరిట నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సమీకృత పంటల సాగు విధానాలను స్వయంగా పరిశీలించి, ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న వినూత్న ప్రయోగా లను, కృషిని అభి నందించారు.క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలు, గానుగ, ఆయిల్‌పామ్, అరటి, కొబ్బరి సాగుతో పాటు చేపల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ అనుబంధ కార్యకలా పాలను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలతో వివిధ ఉత్పత్తులను స్వయంగా తయారు చేసి, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు చేపడుతున్న విధా నాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపడుతూ, వాటి పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసి పంటలకు విని యోగిస్తున్న విధానం, భూగర్భ జలాల పెంపు కోసం వర్షపు నీటి సంరక్షణకు వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం వంటి వాటిని గమనించిన కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధా న్యత ఇవ్వాలని రైతులకు హితవునీటి సంరక్ష ణను సామాజిక బాధ్యతగా భావించా లని పిలుపు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి విని యోగంతో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, సేంద్రియ వ్యవసాయం, సమీకృత పంటల సాగు విధానాలను అవలంభించడం ద్వారా నీటి వనరు లను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించ వచ్చని హితవు పలికారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించా లని పిలుపు నిచ్చారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉ ద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్మీలో దేశానికి సేవలందించిన అనం తరం వ్యవసాయ రంగంలోకి అడుగు పెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ వ్యవసాయం తో సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నవీన్ కుమార్‌ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవా లని సూచించారు.



ముఖ్యంగా ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగు ణంగా పంటల ప్రణాళిక రూపొందిం చుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై శెనగ, మినుములు వంటి పప్పు దినుసు పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందిస్తున్నా మని అన్నారు. అనంతరం ఆదర్శ రైతు నవీన్ కుమార్ తన వ్యవసాయ అనుభ వాలను, సేంద్రియ సమీకృత వ్యవసా యంలో అనుసరిస్తున్న విధానాలను కలెక్టర్‌కు వివరించారు. నవీన్ కుమార్ మాతృమూర్తి పుష్ప సైతం సేంద్రీయ సాగులో భాగస్వామ్యం అవుతూ ఎంతో అవగాహన కలిగి ఉండడం పట్ల కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా వ్యవసాయ పద్ధతులపై ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించేం దుకు వారిని ఇక్కడికి క్షేత్ర సందర్శనకు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. నవీన్ కుమార్, అతని కుటుంబ సభ్యులు వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, ప్రత్యా మ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయం పై తోటి అన్నదాతల్లో చైతన్యం తీసుకు రావాలనిసూచించారు. తక్కువ నీటి వినియో గం, సేంద్రియ సాగు, సమీకృత వ్యవసాయం పంటల వైవిధ్యీకరణపై రైతులకు ఆదర్శంగా నిలిచేలా జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఉందని, జిల్లాలో ఇప్పటివరకు తాను జరిపిన క్షేత్ర సంద ర్శనలో ఇది తనకు ఎంతో సంతృప్తి కలిగిం చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, రైతులు పాల్గొన్నారు .

అధిక ధరల నియం త్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి

సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్య దర్శి ఆకుల పాపయ్య

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డీకే చాటింపు): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు . నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తూ వ్యాపారులు ఏలినీనో పేరు చెప్పి అధిక ధరల కు నిత్యవసర వస్తువులు అమ్ముతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం, లోటు వర్షాల నేపథ్యం లో నిత్యావసరాల ధరలు ఇప్పుడే ఆకాశాన్ని అంటుతు న్నాయని, మార్కెట్‌లో గత రెండు సంవత్స రాల క్రితం దాన్యం ను గోదాములలో దాచిపెట్టి ఎల్ నినో భూతం చూపెట్టి బ్లాక్ మార్కెట్ ద్వారా దందా చేస్తు న్నారనీ, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు అని అని అన్నారు. ఇలాంటి వాటిపై ఒక టాస్క్ ఫోర్స్ అధికారుల బృందంతో ఏర్పాటు చేసి ఎల్ నినో ప్రభావం పోయేంత వరకు నిత్యావసరాల ధరలు ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యం ఒక వ్యక్తికి 6 కిలోల బియ్యం అందిస్తుంది. అది సరిపోవడం లేదు ఒక్కొక్కరికి 12 కిలోల చొప్పున ఇవ్వాలి. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించినట్లు నిత్యా వసర వస్తువులు అందించాలి. రేషన్ కార్డు లేని పేదలను, సంచార కుటుంబాలను గుర్తించి వారికి ఉచి తంగా బియ్యం, నిత్యా వసర వస్తువులు అందించాలి.ఉపాధి హామీలో పని దినా లను పెంచాలి. ఉపాధి లేక, జాబ్ కార్డు లేని వారికి ఉపాధి హామీలో పని కల్పించాలి. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి. పాడి, పశువులకు , మేకలు, గొర్రెలకు పశు గ్రాసం, వాటికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా యుద్ధప్రా తిపదికన ప్రణాళికలు రూపొందించాలి. పాడి, పశువుల రైతులను ఆదుకోవాలి.ఎల్ నినో ప్రభావంతో కార్మికుల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ఉపాధి కోల్పోయిన



కార్మికులకు నెలకు 6,000 ఆర్థిక సాయం చేయాలి.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కల హామీగా ఇస్తామని చెప్పిన 2,000 ఆర్థిక సహాయాన్ని ఇవ్వాల నీ డిమాండ్ చేశారు ప్రతి ఇంట్లో నీరు వృథా కాకుండా పట్టణాల్లో, పల్లెల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 9,000 ఆర్థిక సహాయం చేయాలి.ఎల్ నినో ప్రభావం ఉన్నందున పంటలు పండించలేని స్థితి, కార్మికులు, కూలీలకు పని దొరక లేని స్థితి రాబోతుంది కావున విద్యార్థుల ఫీజులు మాఫీ చేయాలి ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుండి ప్రతి సంవత్సరం కట్ చేస్తున్న హరిత నిధిని ప్రస్తుత విపత్తు సమ యంలో ప్రజల కోసం ఖర్చుచేయాలి.ప్రజలను అధిక ధరల దోపిడీ నుండి కాపాడి, ఎల్ నినో అనే భయం నుండి ప్రజలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సూర్య శివాజీ,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, ఐఎఫ్టియు నాయకులు శివ కుమార్,మోహన్, మల్లికార్జున్ తదిత రులు పాల్గొన్నారు.

కెనడాలోని టొరెంట్ లో దీపావళి సంబరాలు





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డీకే చాటింపు):కెనడాలోని ప్రవాస భారతీయులు దీపావళి ఉత్సవాలను ఇండియా కెనడాకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయన్ కథకు సంబంధించి వీడియో ప్రదర్శన ,ఫుడ్ ఫెస్టివల్ సమ్మేళనం నిర్వహి0 చారని ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున ఉత్సవంలో పాల్గొన్నారు. ప్రపంచంలో భారతీయులు ఎక్కడ ఉన్నా తమ సాంప్రదాయాలను పాటించడం ఎంతో సంతోషం కలిగించిందని ఎన్నారై దంపతులు సాయిరాం వైష్ణవి లు తెలిపారు. భారత సంస్కృతి ఉట్టిపడేలా ప్రతి పండగ జరుపుకోవడం అంతేకాకుండా ఈ కార్యక్రమాల్లో స్థానికులు కూడా సహకరించడం హర్షనీయమని అన్నారు.

జనగాంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

ఓటర్ నమోదుపై అవగాహన



జనగాం అక్టోబర్ 30 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు డిగ్రీ పూర్తి చేసి 3 సంవత్సరాలైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని న్యాయవాది, జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి మొహమ్మద్ జమాల్ షరీఫ్ అన్నారు.
శుక్రవారం జిల్లా కేంద్రమైన జనగాం నగరంలోని గిర్నిగడ్డ ఏక్ మినార్ మక్కా మసీద్ లో నమాజ్ అనంతరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ల ఓటర్ల చేర్పు గురించి అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు మన హక్క అని, ఒక్క ఓటు విజయాన్ని నిర్ణయిస్తుం దన్నారు.అర్హులైన గ్రాడ్యుయేట్లు వెంటనే నమోదు చేసుకోవాలని 6 నవంబర్ 2026 చివరి తేదీ గా ఉందని ఆధార్ కార్డ్,2023 నాటికి డిగ్రీ సర్టిఫికేట్,ఓటర్ ఐడి,పాస్‌పోర్ట్ సైజు ఫోటో,మొబైల్ నంబర్ తీసుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో సంప్రదించవచ్చుని లేదా నెట్ సెంటర్ / మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇక్బాల్,అబ్దుల్లా సాబ్,ముజ్జు,ఆజం,అబ్దుల్ మన్నాన్ రజి, మజహర్,అలీమ్,ముఫ్తీ అన్సార్ సబ్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వముల సందర్భంగా ఆన్లైన్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహణ

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి







నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30 (డి కె చాటింపు): పోలీస్ అమరవీ రుల సంస్మరణ దినోత్సవ ములలో భాగంగా (ఫ్లాగ్ డే సందర్భంగా) శుక్రవారం నిజామా బాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌజ్ కార్యక్ర మము నిర్వహించడం జరుగింది. ఇట్టి కార్యక్రమం అన్నీ స్కూల్ విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ ఆన్లైన్ ఓపెన్ హౌజ్ కార్యాక్ర మంలోరిసిప్షన్ కౌంటర్ ఏ విధంగా నిర్వహి స్తారో,సి.సి.టి.ఎన్.ఎస్ పనితీరు,ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదు ఏ విధంగా తీసుకొని వాటి పనితీరు ఏ విధంగా చేస్తారో వివరించారు.ఎఫ్.ఐ.ఆర్ నమోదు ఏ విధంగా చేస్తారో వాటి కాపీ ఏ విధంగా పొందాలో, డయల్ 112 పనితీరు పెట్రోకార్ పనితీరు, నేరస్తున్ని పట్టుకున్న తరువాత అతని పూర్తి సమాచారం సేకరణ మరియు అట్టి సమా చారం ఏ విధంగా భద్రపరుచాలోపోలీస్ స్టేషన్ రికార్డులు నిర్వాహణవాహనాల తనిఖీలు ఏ విధంగా చేస్తారో,పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు గురించి తెలిపారు. కమ్యూనికేషన్స్ విభాగాలగూర్చి క్షుణ్ణంగా నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ తెలియ జేయడం జరిగింది.



గురజాల రైతు వేదికలో ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం...



బెల్లంపల్లి (డికే చాటింపు) మండలంలోని గురుజాల రైతు వేదికలో నిర్వహించిన ఖేతి బచావో అభియాన్ కార్యక్రమంలో రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపడంతో పాటు నేల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ సూచించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలను సంరక్షించుకొని పద్ధతులను రైతులు అవలంబించాలని నేలను సారవంతతను కాపాడుకోవడం భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని ఆయన తెలిపారు.నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవాలని చెప్పారు. సేంద్రీయ పదార్థాల వినియోగాన్ని పెంచడం, పంటల మార్పిడి పద్ధతులను పాటించడం, సమతుల్య ఎరువుల వినియో గం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని మరియు పర్యావర ణాన్ని కూడా కాపాడుకోవచ్చని వివరించారు.. రైతులు ఎలినినో వాతావరణ పరిస్థితులకు దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పెసర, మినుము శనిగ కూరగాయల సాగు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమ ంలో బెల్లంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి చొప్పదండి తిరుపతి, పెర్కపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జరుపల సాయికిరణ్,ఆత్మ డైరెక్టర్,పెర్కపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

మాస్కో : క్యాన్సర్.. ప్రస్తుతం సమాజంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో ఇదీ ఒకటి. మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితుల కారణంగా స్త్రీపురుష బేధం లేకుండా.. వయసుతో సంబంధం లేకుండా.. క్యాన్సర్ విస్తరిస్తోంది. ఇప్పటి వరకు చికిత్స తప్ప నివారణ లేని వ్యాధి. అయితే దీనికి రష్యా శుభవార్త చెప్పింది. క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ అభివృద్ధి చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందిస్తామని కూడా తెలిపింది. ఈ ఆవిష్కరణ ఆరోగ్య రంగంలో భారీ మలుపును తీసుకురావచ్చు.ఈ వ్యాక్సిన్ ఎఖీఔం సాంకేతికతపై ఆధారపడి రూపొందించబడింది, ఇది శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించి నశింపజేసే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మెలనోమా, లంగ్ క్యాన్సర్, ప్యాన్‌క్రియాస్ వంటి ఆరు ముఖ్య రకాలపై ప్రధానంగా పనిచేస్తుంది. రష్యా గమాలేయా జాతీయ ఎపిడెమాలజీ ? మైక్రోబయాలజీ రీసెర్చ్ సెంటర్‌లో అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌కు 'ఫ్యూచర్?వీ' అనే పేరు ప్రతిపాదించారు.మొదటి, రెండవ దశ ట్రయల్స్‌లో 100 మంది పైగా రోగులపై పరీక్షలు విజయవంతమయ్యాయి. ట్యూమర్ పరిమాణం 30?50% తగ్గడం, రోగ నిరోధకత పెరగడం గమనించారు. మూడవ దశ 2026లో ప్రారంభం కానుంది, ఇందుకు డబ్ల్యూహెచ్‌వో, ఈఎంఏ ఆమోదాలు కోరుతున్నారు.2026 చివరి నుంచి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయనున్నారు. రష్యా ప్రభుత్వం, గమాలేయా సెంటర్, అంతర్జాతీయ సంస్థల సహకారంతో 10



కోట్ల డోసులు ఉత్పత్తి చేయబడతాయి. దిగువ ఆదాయ వర్గాలు, అభివృద్ధి చెడుతున్న దేశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, కానీ పూర్తి డేటా ప్రచురణకు ఆందోళన వ్యక్తం చేశాయి. పేటెంట్ హక్కులు, ఉత్పత్తి సామర్థ్యం ప్రధాన సవాళ్లు. విజయం సాధిస్తే, క్యాన్సర్ మరణాలు 40% తగ్గవచ్చని నిపుణులు అంచనా.ఈ వ్యాక్సిన్ విస్తరణతో క్యాన్సర్ చికిత్స ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పర్సనలైజ్డ్ మెడిసిన్‌కు మార్గం సుగమం అవుతుంది. మరిన్ని ట్రయల్స్ జరిగిన తర్వాత పూర్తి అమలు సాధ్యమవుతుంది.

అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, : రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీనాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,3 57, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకు డు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే, త్వరలోనే పార్టీపరంగా జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని పార్టీ పెద్దలు హెచ్చరిక కూడా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వెయ్యిలోపే సర్పంచ్‌లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతలు మొదటి నుం చి భావించారు. కానీ, ఫలితాలు చూస్తే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి వచ్చిందని వారు చెబు తున్నారు. చాలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గట్టిపోటీ ఇచ్చారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలతో పాటు డీసీసీ నాయకుల్లో కొందరు పనిచేసినా.. మరికొందరు పెద్దగా దృష్టి సారించలేదని, అందుకే సగంస్థానాలకే పరిమితం కావాల్సి వచ్చిందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్నా ఫలితాలు ఆశించిన మేర ఫలితాలు రాలేదనే చర్చ జరు గుతోంది. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక క్యాడ ర్ పంచాయతీ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని.. కాంగ్రెస్‌కు ధీటుగా పనిచేసి 2 వేలకు పైగా సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చర్చ జరుగుతోంది బీజేపీకూడా ఊహించని విధంగా ఫలితాలను సాధించుకుంది. రెండు విడతలు కలిపి 457పంచాయతీలు గెలవడంపై ఆపార్టీ రాష్ట్ర నాయకత్వమే ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది.

ఆగని పైరసీ..!

హైదరాబాద్: ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించారు. అది ఏమాత్రం చాలలేదని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు.రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీఅవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు.మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే..థియేటర్‌కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్



అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే.మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. ఆఖీఓ టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు.

ఉల్పర వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా..!?

వంగూర్: మండల పరిధిలోని ఉల్పర వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్లు ఉపయోగించి పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టంకలిగిస్తున్నారని వారు పేర్కొన్నారు.ఇసుక అక్రమరవాణా కారణంగా వాగు పరిసర ప్రాంతాల్లో పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించినప్పటికీ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

వాషింగ్టన్:అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీలేని పోరాటం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(డీకే చాటింపు,హైదరాబాద్): ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజీలేని వైఖరితో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఒకవైపు కఠిన చర్యలు తీసుకుంటూనే, మరోవైపు దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను పరిష్కరించేందుకు సమర్థవంతమైన న్యాయపోరాటం చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ భూముల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు .విలువైన ప్రభుత్వ భూములపై కొనసాగుతున్న న్యాయవివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రెవెన్యూ అధికారులు, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయాన్ని పెంచి, సుప్రీంకోర్టు సహా వివిధ న్యాయస్థానాల్లో ప్రభుత్వ వాదనలను బలంగా వినిపించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారని వివరించారు.గతంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం కొరవడటంతోఅనేక విలువైన ప్రభుత్వ భూములకు సంబంధించి దశాబ్దాల తరబడి న్యాయవివాదాలు కొనసాగాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన పాత రికార్డులు, రెవెన్యూ ఆధారాలు, న్యాయపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ క్రమంలో కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల విలువైన భూమికి సంబంధించి సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు రావడం ప్రభుత్వ భూముల పరిరక్షణలో కీలక విజయమని మంత్రి గుర్తుచేశారు. తాజాగా మియాపూర్ భూములకు సంబంధించి కూడా సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన న్యాయపోరాటానికి మరో బలమైన నిదర్శనమన్నారు. ఈ రెండు ఉదంతాలు ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక చొరవను, రెవెన్యూ శాఖ సమర్థవంతమైన కార్యాచరణను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వివాదాల్లో చిక్కుకున్న అత్యంత విలువైన భూములను న్యాయపోరాటం ద్వారా ప్రభుత్వానికి చెందేలా అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం సాధారణ విషయం కాదని, దీని వెనుక ప్రభుత్వ చిత్తశుద్ధి, అధికారుల సమన్వయం, న్యాయపరమైన కృషి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం న్యాయస్థానాల్లో సమర్థవంతంగా ప్రభుత్వ వాదనలు వినిపించి ఆ భూములు ప్రభుత్వానికి దక్కడంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులు, ప్రభుత్వ న్యాయవాదులను మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ భూమి అంటే అది ఏ ఒక్క వ్యక్తికో, సంస్థకో చెందిన ఆస్తి కాదని, అది రాష్ట్ర ప్రజలందరి ఉమ్మడి ఆస్తి అని మంత్రి స్పష్టం చేశారు. నేటి తరంతో పాటు భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆక్రమణలకు పాల్పడినా, అక్రమంగా హక్కులు పొందేందుకు ప్రయత్నించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.ప్రభుత్వ భూములను కాపాడటం అంటే ప్రజలసంపదను కాపాడటమే. ఆక్రమణలను అడ్డుకోవడం మాత్రమే కాకుండా,న్యాయస్థానాల్లోనూ ప్రభుత్వ హక్కులను సమర్థవంతంగా నిలబెట్టడమే మా ప్రభుత్వ లక్ష్యం. కంచె గచ్చిబౌలి, మియాపూర్ భూముల విషయంలో సాధించిన విజయాలు ఈ దిశగా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు మరింత పటిష్టమైన చర్యలు కొనసాగిస్తాం. ప్రజల ఆస్తులను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ ఉండదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

దుబాయ్‌లో చిక్కుకుపోయిన తెలంగాణ వాసి సీఎం ప్రజావాణి చొరవతో సురక్షితంగా స్వదేశానికి



(డీకే చాటింపు,హైదరాబాద్): నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం, బినోలా గ్రామానికి చెందిన బుద్ల పెంటాజీ ఉపాధి నిమిత్తం దుబాయ్‌లోని **Aroma International Building Contracting LLC** సంస్థలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. సరైన శిక్షణ, అనుభవం లేకుండా కఠినమైన పనులు చేయాల్సి రావడంతో పాటు, అధిక పని గంటల కారణంగా ఆయన తీవ్ర అనారోగ్య సమస్యలు, నీరసం, అధిక చెమటతో బాధపడుతూ ఉద్యోగం కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది.అంతేకాకుండా, స్వదేశానికి తిరిగి రావడానికి రూ. 90,000కు పైగా ఖర్చు అవుతుందని తెలియడంతో, ఆర్థికంగా వెనుకబడిన ఆయన కుటుంబం ఆ మొత్తాన్ని భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంది.ఈ నేపథ్యంలో, ఆయన భార్య బుద్ల పుష్ప 2026 అక్టోబర్ 9న సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మిని ఆశ్రయించి, తన భర్తను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని కోరారు.ఫిర్యాదుపై విజయలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుని, తెలంగాణ ఎన్ఆర్ఐ విభాగం, దుబాయ్‌లోని భారత కాన్సులేట్ సహకారంతో అవసరమైన చర్యలు చేపట్టారు. ఆమే సమన్వయంతో బుద్ల పెంటాజీ 2026 అక్టోబర్ 23న సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకున్నారు.

సీఎం ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రవాసులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి ఈ ఘటన ఒక విజయవంతమైన ఉదాహరణగా నిలిచింది. తమ సమస్యను పరిష్కరించి తన భర్తను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి, అధికారులకు, ఎన్ఆర్ఐ విభాగానికి, దుబాయ్‌లోని భారత కాన్సులేట్‌కు బుద్ల పుష్ప, పెంటాజీ కృతజ్ఞతలు తెలిపారు.265వ సీఎం ప్రజావాణిలో శుక్రవారం 105 దరఖాస్తులు అందాయి. స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ దరఖాస్తులు స్వీకరించారు.

కేడర్ లో అసంతృప్తి..

కాకినాడ, : జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్‌కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్రగ్రాన్ధికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్‌కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యక ర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థా యిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా,పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమేకాకుండా, త్వరలోనేమరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

ట్రెండింగ్ లో చైనా ప్రొఫెసర్ ప్రిడిక్షన్

బీజింగ్: ఇరాన్, అమెరికా యుద్ధం 11వ రోజుకు చేరింది. ఇటు ఇరాన్, అటు అమెరికా వెనక్కి తగ్గడం లేదు. ఇరాన్ అణు కార్యకలాపాలు కొనసాగిస్తోందన్న సాకుతో అమెరికా ఈ యుద్ధం మొదలు పెట్టింది. మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్‌ను మట్టుబెట్టినా ఇరాన్ వెనక్కు తగ్గడం లేదు. అమెరికాతోపాటు అమెరికాకు మద్దతుగా ఉన్న ఇజ్రాయెల్, యూఏఈ,ఖతార్, సౌదీ అరేబియా, దుబాయ్, బ్రహ్రెయిన్‌తోపాటు 14 దేశాలపై దాడులు చేస్తోంది. యుద్ధం నాలుగు వారాలు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తాజాగా యుద్ధం సెప్టెంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ యుద్ధంలో ఎవరు గెలుస్తారన్న చర్చ మొదలైంది.చైనా విశ్లేషకుడు ప్రొఫెసర్ జియాంగ్ ఇరాన్ అమెరికా యుద్ధంపై 2024లో చేసిన ప్రెడిక్షన్ ఇప్పుడు వైరల్‌గా మారింది. 2024 మేలో ట్రంప్ మళ్లీ అధ్యక్షుడవుతాడని, అమెరికా?ఇరాన్ యుద్ధం జరుగుతుందని, అమెరికా ఓడిపోతుందని జియాంగ్ ఊహించాడు. మొదటి రెండు సంభవించాయి, మూడోది జరిగే అవకాశం ఉందని సోషల్ మీడియా వైరల్. ఇరాన్ అసిమెట్రిక్ ఆయుధాలు, ప్రాక్సీలతో పోరాడుతుందని చెప్పాడు.ఇరాన్ పర్వతాలు, విశాల భూభాగం అక్రమణకు మలుపిస్తాయి. మిలియన్ల సైన్యం అవసరమని జియాంగ్ అంచనా.

కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తు న్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలుతాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చేఅవకాశంఉందని అంటున్నారు.

నెలల శిశువుకు కడుపునొప్పి వస్తుందా?



మా పాపకు రెండున్నర నెలలు. చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఐదున్నర కిలోల బరువు ఉంది. తల్లి పాలే పడుతున్నాం. పాప మల విసర్జన సరిగా లేదు. పోయిన వారంలో నాలుగు రోజుల తర్వాత విరేచనం అయింది. అయిదు రోజులు గడిచినా ఈ వారంలో ఇంకా విరేచనం కాలేదు. పిల్లల డాక్టర్‌కి చూపిస్తే.. కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. రెండు రకాల ఓరల్ డ్రాప్స్ (చుక్కల మందు) ఇచ్చారు. పాలు ఎక్కువగా తాగకుండా చూసుకోమని సలహా ఇచ్చారు. ఆ మందులు వాడిన మరుసటి రోజు కూడా మోషన్ కాలేదు. అప్పుడప్పుడూ ఏడుస్తున్నది. కడుపు నొప్పితో ఏడుస్తుందేమోనని అనుకుంటున్నాం. అడపాదడపా పాలు తాగిన తర్వాత వాంతి చేసుకుంటున్నది. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? బరువు చక్కగానే ఉంది. తల్లిపాలు మాత్రమే తాగే పిల్లలు రోజూ మోషన్‌కి పోకపోతే కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పిల్లలకు రోజుకు అయిదుసార్లు విరేచనాలు కావొచ్చు. అయిదు రోజులకు ఒకసారి విరేచనం కావొచ్చు. రెండూ సాధారణమే. కాకపోతే బిడ్డ కొద్దిగా అసౌకర్యంగా ఉన్నట్టు, ఇబ్బందిపడుతున్నట్టు చెప్పారు. అది బహుశా కడుపులో గ్యాస్ ఏర్పడడం వల్ల కలిగి ఉండొచ్చు. ఆరు నెలలలోపు శిశువులకు ఈ సమస్య కూడా సాధారణమైనదే. మీకు డాక్టర్లు ఓరల్ డ్రాప్స్ ఇచ్చారని చెప్పారు. అవి గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అడపాదడపా వాడొచ్చు. ఇంకో ముఖ్యమైన విషయం.. తల్లిపాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకుని ఓ పదిహేను, ఇరవై నిమిషాలు నిటారుగా ఉంచుకుంటే.. తేన్పులు వచ్చి రిలీఫ్‌గా ఉంటుంది.కాకపోతే తల్లి భోజనంలో మసాలాలు, కారాలు తగ్గించుకోవాలి. అలాగని పథ్యాలు చేయాల్సిన అవసరం లేదు. ఆరు నెలల్లోపు పిల్లలు పాలు తాగిన తర్వాత వాంతులు చేసుకుంటే పెరుగులా రావడం సహజం. సాధారణంగా వాంతి అయినప్పుడు అన్నవాహిక నుంచి ఆహారం బయటపడుతుంది. కానీ ఆరు నెలల్లోపు పిల్లలకు వాంతి అయితే జీర్ణాశయానికి చేరిన పాలు తిరిగి బయటికి వస్తాయి. చిన్న వయసు శిశువుల్లో అన్న వాహికకు, జీర్ణాశయానికి మధ్యన ఉండే కండరాలు బలహీనంగా ఉంటాయి. కాబట్టి జీర్ణాశయం చేరిన పాలు తిరిగి అన్నవాహికలోకి వస్తాయి. అందుకే వాంతి అయినప్పుడు బయటపడిన పాలు పెరుగులా ఉంటాయి. ఆ వాంతులకు కంగారుపడకండి. బిడ్డ బరువు సరిగా ఉండి, హుషారుగా ఉంటే దీనికి ప్రత్యేకమైన చికిత్స అవసరమే లేదు. ఒకవేళ బిడ్డకు వాంతులు ఆకుపచ్చ రంగులో అయితే, పొట్ట అకస్మాత్తుగా ఉబ్బితే వెంటనే డాక్టర్‌కి చూపించాలి. సాధారణంగా వచ్చే పాలలాంటి, పెరుగులాంటి వాంతులకు కంగారుపడాల్సిన అవసరం లేదు. మీ బిడ్డకు గ్యాస్ వల్ల పేగుల్లో నొప్పి కలిగి ఉండి ఉంటుంది. ఇప్పటికే పిల్లల వైద్యులు చూశారు. కాబట్టి కంగారు పడకండి.

ఈ నడక గుండెకు భరోసా



తిండి కలిగితే కండ కలదోయ్ అన్నట్టే, కొవ్వు పెరిగితే.. గుండె జబ్బు కలుగోయ్ అంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. గుండె ఆరోగ్యానికీ, శరీరంలో కొవ్వుకీ సంబంధం ఉంది. గుండెలో ఉన్న సమస్యకు, శరీరంలో ఉన్న కొవ్వుకి ఒకటే పరిష్కారం. వ్యాయామం. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు. గుండె ఆరోగ్యాన్ని పెంచుకునే వ్యాయామం చేస్తూ.. కొవ్వుని తగ్గించేలా కొన్ని నియమాలు పాటిస్తే డబుల్ బెనిఫిట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అదేమిటంటే.. ట్రెడ్ మిల్ మీద కేవలం పరుగే కాక నడకనూ అలవాటు చేసుకోవాలి. రోజువారీగా ట్రెడ్ మిల్ మీద పరుగెత్తే సమయంలో పది నుంచి పన్నెండు శాతం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమయాన్ని నడకకు కేటాయించాలని చెబుతున్నారు. ఆ నడక కూడా ట్రెడ్ మిల్ మీదే. నడకలోనూ వేగం ఉండాలన్నది నిబంధన. గంటకు రెండు నుంచి మూడు మైళ్ల వేగంతో ట్రెడ్ మిల్ స్పీడ్‌ని సెట్ చేసుకోవాలి. ఈ వేగంతో 30నిమిషాల నుంచి 60 నిమిషాల పాటు వాక్ చేయాలి. ఇలా వారంలో మూడుసార్లు చేస్తే శరీరంలోని కొవ్వు నిల్వలు కరిగిపోవడంతోపాటు రక్తంలోని గ్లూకోజ్ అంతా ఖర్చవుతుందట. కొత్తగా కొవ్వు పేరుకునేకి ఆస్కారమూ ఉండదు. సుదీర్ఘమైన స్పీడ్‌వాక్ గుండె వేగాన్ని మెరుగుపరుస్తుంది. రెండు సమస్యలూ ఉన్నట్లయితే.. మీ వ్యక్తిగత ఫిట్‌నెస్ ట్రైనర్ సలహా తీసుకున్న తర్వాతే ట్రెడ్ మిల్ మీద ముందడుగు వేయండి.

పచ్చసొన వద్దనకండి!



గుడ్డులో పచ్చసొన తింటే కొలె(స్టాల్ పెరుగుతుందని, అది గుండెకు ప్రమాదమని భావించి చాలామంది దాన్ని పకన పెడతారు. మరీ ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు గుడ్డులోని తెల్లసొనను మాత్రమే తిని పచ్చసొనను పారేస్తుంటారు. కానీ పచ్చసొనతో కలిపి తింటేనే గుడ్డు సంపూర్ణ ఆహారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం తెల్లసొన మాత్రమే తినడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎకువ. తెల్లసొన ఒక ఇన్‌ఫ్లమేటరీ ప్రొటీన్. దీనికి శరీరంలో మంటను కలిగించే స్వభావం ఉంటుంది. దీన్ని పచ్చసొనతో కలిపి తిన్నప్పుడు మాత్రమే అది సమతుల్యమైన, సంపూర్ణ ఆహారంగా మారుతుంది. పచ్చసొనలో కొలె(స్టాల్ ఉంటుందనే కారణంతో దాన్ని అందరూ విలన్‌గా చూస్తారు. కానీ, వాస్తవానికి గుడ్డులోని మెజారిటీ పోషకాలు అందులోనే ఉంటాయి. తెల్లసొనతో పోలిస్తే పచ్చసొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుషలంగా లభిస్తాయి. మన శరీరానికి అవసరమైన కొలె(స్టాల్‌లో దాదాపు 85 శాతం మన కాలేయమే సొంతంగా తయారు చేస్తుంది. కేవలం 15 శాతం మాత్రమే మనం తినే ఆహారం ద్వారా అందుతుంది. శరీరం తనంతట తానుగా తయారు చేసుకునేది ఆరోగ్యానికి ఎప్పుడూ హానికరం కాదు. కణాల నిర్మాణం, హార్మోన్ల ఉత్పత్తి, మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి కొలె(స్టాల్ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చసొనను విస్మరించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా, మీ కండరాలు దృఢంగా తయారవ్వాలన్నా గుడ్డును పచ్చసొనతో కలిపి పూర్తిగా తినడమే శ్రేయసరం. మారెట్లో దొరికే కృత్రిమ ప్రొటీన్ల కంటే ప్రకృతి సిద్ధంగా ఉత్పత్తి అయ్యే గుడ్డు ద్వారా లభించే పచ్చసొన ఎంతో మేలు చేస్తుంది.

డిజిటల్ భద్రతే ముఖ్యం!



నేటి డిజిటల్ ప్రపంచంలో.. సోషల్ మీడియా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమై పోయింది. వినోదంతోపాటు కమ్యూనికేషన్, సృజనాత్మకతలోనూ ఇదే కీలకంగా మారింది. అయితే, పెద్దల వరకు సత్ఫలితాలను అందిస్తున్న సామాజిక మాధ్యమం.. పిల్లలకు లేనిపోని చిక్కులు తెచ్చిపెడుతున్నది. ఈ క్రమంలో 'డిజిటల్ భద్రత'పై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. సోషల్ మీడియా వినియోగానికి '13 ఏళ్లు' అనేది చట్టపరమైన కనీస వయస్సు. అయినప్పటికీ, చాలా సందర్భాల్లో వయసు కన్నా.. అవగాహనే ముఖ్యమని పరిశీలకులు చెబుతున్నారు. దాంతోపాటు భావోద్వేగ, సామాజిక సంసిద్ధత కూడా ఉండాలని అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. మూడు నుంచి 17 ఏళ్ల పిల్లలలో 99శాతం మంది ప్రతిరోజూ ఎంతోకొంత సమయం స్క్రీన్‌పై గడుపుతున్నారట. ఇక ఆన్‌లైన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాట్‌ఫామ్‌గా గుర్తింపున్న యూట్యూబ్‌ను 89శాతం మంది పిల్లలు ఉపయోగిస్తున్నారట. అంతేకాకుండా.. 13 ఏళ్లకన్నా తక్కువ వయసు ఉన్న పిల్లల్లో ఎక్కువ మందికి కనీసం ఒక సోషల్ మీడియా యాప్, సైట్లో సొంత ప్రొఫైల్ ఉన్నదట. ఐదు నుంచి ఏడేళ్ల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులలో.. మూడింట ఒకవంతు మంది తమ బిడ్డకు సోషల్ మీడియా ప్రొఫైల్ ఉన్నట్లు చెప్పారు. అదే ఎనిమిది నుండి 11 ఏళ్ల పిల్లలలో.. 60శాతం మంది సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నారట. దీన్నిబట్టి.. టీనేజర్లు, ప్రీ టీనేజర్లలో అధికశాతం మంది సోషల్ మీడియాను వాడుతున్నట్లు తేలింది. వీరిలో చాలామంది వినోదం కోసం,

చదువుకు సంబంధించిన విజ్ఞానాన్ని పెంచుకోవడానికే యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాలను ఆశ్రయిస్తున్నారు. అదే సమయంలో సోషల్‌మీ డియాపై అవగాహన లేమితో లేనిపోని సమస్యల్లో కూరుకుపోతు న్నారు. సైబర్ బెదిరింపులు, గోప్యత, డేటా చోరీలాంటి వాటికి గురవుతున్నారు.

భద్రత, బాధ్యతే ముఖ్యం..: పిల్లలకు ఆన్‌లైన్ భద్రతతోపాటు బాధ్యతగా వ్యవహరించడంపై అవగాహన కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ భద్రత, ఫొటోలు, వీడియోలను పంచుకోవడంతోపాటు హానికరమైన కంటెంట్‌ను గుర్తించడంలో వారికి సహాయపడాలి. దీనివల్ల సైబర్ దాడులు, ఏఐ మార్ఫింగ్ ప్రమాదాలను పిల్లలు అర్థం చేసుకుంటారు. అప్పుడే, సురక్షితమైన ఎంపికలు చేసుకోవడానికి సన్నద్ధమవుతారు. సామాజిక మాధ్యమాల్లోనూ సురక్షితంగా ఉంటారు. అంతేకాకుండా.. సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించినప్పుడే.. దాని నుంచి ప్రయోజనాలను పొందగలుగుతారు. లేకుంటే.. పిల్లలు క్రూరమైన, హింసాత్మక, లైంగికపరమైన చిత్రాలను చూసే అవకాశం ఉంటుంది. ఇది వారి ప్రవర్తనపై దుష్ప్రభావం చూపుతుంది. ఇక చాలా సందర్భాల్లో తెలియకుండా తీసిన ఇబ్బందికరమైన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్నీ పంచుకుంటున్నారు. ఫలితంగా, సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు.

ఈ సూచనలు పాటించాల్సిందే!: పాస్‌వర్డ్‌లు, లాగిన్ వివరాలను గోప్యంగా ఉంచాలి. వాటిని స్నేహితులతోనూ పంచుకోవద్దు. పబ్లిక్ వై-ఫైకి కనెక్ట్ అయినప్పుడు సోషల్ మీడియా, ఇతర ఆన్‌లైన్ ఖాతాలను ఉపయోగించవద్దు. ఇతర కంప్యూటర్లు, గ్యాడ్జెట్లను ఉపయోగించిన తర్వాత..అన్ని ఖాతాల నుంచీ తప్పకుండా లాగ్ అవుట్ అవ్వాలి. అన్నిటికన్నా ముఖ్యంగా.. పాప్ అప్‌లపై క్లిక్ చేయవద్దు. అవి అశ్లీలత, స్కామ్ సైట్‌లకు దారితీయవచ్చు. తెలిసిన వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను మాత్రమే అంగీకరించాలి. ఆన్‌లైన్‌లో ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే.. స్క్రీన్‌షాట్ తీసుకొని, వాటి గురించి పెద్దలతో మాట్లాడాలి.

కావాల్సినంత క్యాల్షియం



క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుందని చాలామంది పిల్లలకి ఉదయాన్నే పాలు తాగిస్తుంటారు. పిల్లలేకాదు పెద్దవారు కూడా క్యాల్షియం కోసం పాలు తాగుతుంటారు. వయసు పెరిగేకొద్దీ ఎముకల్లో బలం తగ్గుతుంది కాబట్టి వృద్ధులను కూడా పాలు తాగమని చెబుతుంటారు. క్యాల్షియం సప్లిమెంట్స్ కూడా వాడుతుంటారు. పాలతోపాటు ఈ ఆహార పదార్థాలకు మీ డైట్‌లో చోటివ్వండి. కావాల్సినంత క్యాల్షియం లభిస్తుంది. పాలు తాగకపోతే క్యాల్షియం అందదని చాలామంది అభిప్రాయం. కానీ, అది వాస్తవం కాదు. 100 మి.లీ. ఆవుపాల ద్వారా 120 మి.గ్రా. క్యాల్షియం అందుతుంది. అదే 100 మి.లీ. గేదెపాలు తీసుకుంటే.. 210 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది. ఇంతకు రెట్టింపు క్యాల్షియం అందించే పదార్థాలు ఉన్నాయి. అవేంటంటే..

బెస్ట్ సోర్స్: ఉలవల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రా. ఉలవల ద్వారా దాదాపు 290 మి.గ్రా. క్యాల్షియం అందుతుంది. నాన్ వెజ్, పాలు తీసుకోలేని వారికి ఉలవలతో క్యాల్షియం అవసరాలు తీరిపోతాయి.

ఎముకలు ఉక్కులా: రాగులు కూడా క్యాల్షియం రిచ్ సోర్స్. దాదాపు 100 గ్రా. రాగుల ద్వారా 350 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది. రాగి జావ, రాగి ఇడ్లీ, దోశ, రొట్టె ఇలా రకరకాల రూపాల్లో రాగులు టేస్ట్ చేయొచ్చు. వీటి వల్ల ఎముకలు ఉకులా మారతాయి.

అంతకుమించి: 100 గ్రా. తోటకూరలో దాదాపు 400 మి.గ్రా. క్యాల్షియం ఉంటుంది. ఆకుకూరల్లో క్యాల్షియం సమృద్ధిగా అందించే వాటిలో తోటకూర ముందువరుసలోఉంటుంది.

రుచికి రుచి: 100గ్రా. మునగాకులో 440 మి.గ్రా. క్యాల్షియం ఉంటుంది. మునగాకు పప్పు,తాలింపు, పొడి ఇలా రకాలుగా తినొచ్చు.

సూపర్‌ఫుడ్: అవిసె ఆకులు కూడా క్యాల్షియాన్ని అందించే సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. దాదాపు 100 గ్రా. అవిసె ఆకుల్లో 1200 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. ఎలాగైనా తినొచ్చు: 100 గ్రా. నల్లనువ్వుల్లో 1450 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది.

కిచ్‌కిచ్ తగ్గించుకోండి ఇలా



గొంతులో కిచ్‌కిచ్ ఉంటే ఇబ్బందే. మాటిమాటికీ గొంతు సవరించుకోవడం, కఫాన్ని ఉమ్మివేయడం కష్టమే. కొంతమందైతే కఫాన్ని మింగేస్తారు కూడా. అది చాలా ప్రమాదకరం. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియాలతో వ్యాధి నిరోధక శక్తి పోరాడుతున్నట్లు అర్థం. వ్యాధి నిరోధక శక్తి ఓడిపోతున్నప్పుడు మ్యూకస్ (కఫం లేదా శ్లేష్మం) ఏర్పడుతుంది. అది గొంతుకు అడ్డం పడుతుంది. జలుపు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకుదారితీస్తాయి.

దీనివల్ల వచ్చేదగ్గు రెండువారాల కంటే ఎక్కువ ఉంటే ప్రాణాంతకమైన క్షయ వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే మనం గొంతులో కిచ్‌కిచ్ అంతు చూద్దాం. అందుకు మందులతో పనిలేదు. మన వంటింట్లో ఉంటే చిట్కాలేంటో చూద్దాం.

పసుపు, పాలు : గోరు వెచ్చని పాలలో అర టీస్పూన్ పసుపు కలిపి తాగాలి. కాస్త నెయ్యి కూడా వేసుకోవచ్చు. గొంతులో గరగర మాయమై గొంతులో హాయిగా ఉంటుంది. అల్లం, దాల్చిన చెక్క : అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీపొడి కలిపి టీ పెట్టుకొని తాగేయాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. కాస్త తేనె కూడా కలుపుకోవచ్చు.

అల్లం టీ: అల్లంలో బ్యాక్టీరియాలను చంపే గుణాలున్నాయి. గొంతులో మంటను తగ్గించే లక్షణాలున్నాయి. కాబట్టి అల్లాన్ని మెత్తగా నూరి టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగితే గొంతులో కిచ్‌కిచ్ మాయం.పుదీనా టీ : పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆ నీటిని తాగేయాలి. అంతే.. మ్యూకస్ పెట్టే బెడద సర్దుకోవాల్సిందే.చామంతి టీ : ఇది పెద్దగా తెలియకపోవచ్చు. నిజానికి ఇది కూడా బాగా పనిచేస్తుంది. కొన్ని చామంతి రేకుల్ని నీటిలో వేసి మరిగించి తాగేయాలి. ఈ టీ బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. దీనిలో తేనె కూడా కలుపుకోవచ్చు.

దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క రూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది. 2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలాయ్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సియల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై 500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగా యి.దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయా యి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి.

బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలంటే శాలరీ మాత్రమే కాదు, ఇవీ ముఖ్యమే!



బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి చాలా మంది వివిధ అవసరాల కోసం బ్యాంకు నుండి లోన్స్ తీసుకుంటారు. వర్సనల్ లోన్,హోమ్ లోన్, గోల్డ్ లోన్ ఇలా పలు రకాల రుణాలను తీసుకుంటారు. రుణదాతలు కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని లోన్స్ జారీచేస్తాయి. బ్యాంకులు రుణాలు జారీ చేసేందుకు కేవలం శాలరీని మాత్రమే కాకుండా కొన్ని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు రుణాలు జారీచేసేందుకు ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటాయనే విషయాలు తెలుసుకుందాం!

బ్యాంకులు స్థిరమైన ఉద్యోగం ఉండే వారికి సాధారణంగా రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతారు. అయితే ఉద్యోగం, శాలరీ మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర అంశాలను రుణదాతలు పరిగణలోకి తీసుకుంటారు.

సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ

బ్యాంకులు లోన్ అప్రూవ్ చేయడంలో సిబిల్ స్కోర్ ఎంతో ప్రభావం చూపుతుంది. సాధారణంగా 750కి పైగా సిబిల్ స్కోర్ ఉంటే బ్యాంకులు సులభంగా లోన్స్ జారీచేస్తాయి. లేట్ పేమెంట్స్ ఒకే సమయంలో ఎక్కువ లోన్స్?కు అప్లై చేయడం వలన రుణదాతలు లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపవు. మీ క్రెడిట్ హిస్టరీలో లోన్స్, క్రెడిట్ కార్డులు, పేమెంట్స్ వంటి ఎన్నో అంశాలు ఉంటాయి.

రుణదాతలు మీరు లోన్స్?కు అప్లై చేసిన సమయంలో డెబ్ట్-టు-ఇన్?కమ్ రేషియోను బ్యాంకులు చెక్ చేస్తాయి. మీ ఆదాయంలో 40 నుండి 50 శాతాన్ని అప్పులు చెల్లిస్తున్నందుకు వినియోగిస్తుంటే, బ్యాంకులు మీకు కొత్తగా అప్పులు ఇచ్చే అవకాశం లేదు. పాత లోన్స్ తీర్చడం వలన కొత్తగా లోన్ పొందే అవకాశం పెరుగుతుంది.

రుణగ్రహీత వయస్సు, రీపేమెంట్ కెపాసిటీ

బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు వంటి రుణదాతలు సాధారణంగా తక్కువ వయస్సు ఉన్నవారికే లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపుతాయి. సాధారణంగా 21 నుండి 60 ఏళ్ల లోపు వారికి లోన్స్ ఇస్తారు. వయస్సు ఆధారంగా రుణగ్రహీత రీపేమెంట్ కెపాసిటీని అంచనా వేస్తారు. పర్సనల్ లోన్ అప్రూవల్ అనేది ఆదాయం, క్రెడిట్ స్కోర్, స్థిరమైన ఉద్యోగం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

లోన్ పొందాలంటే కనీస ఆదాయం ఎంత ఉండాలి? బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుండి సులభంగా లోన్ అప్రూవల్ పొందాలంటే నెలకు రూ.15,000 నుండి రూ.25,000 వేతనం ఉండాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. అయితే రుణగ్రహీత నివసించే ప్రాంతం గ్రామీణ ప్రాంతం / పట్టణ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు స్థిరమైన ఆదాయం ఉండదు కాబట్టి ఇతర ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రుణదాతలు లోన్స్ జారీచేసేందుకు ఆదాయం మాత్రమే కాకుండా, రుణగ్రహీత నివసించే ప్రదేశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. రుణాలు పొందాలనుకునే వ్యక్తికి ఉద్యోగం, శాలరీ స్లిప్స్ వంటివి లేకపోతే సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ ఇతర ఆదాయా మార్గాలను పరిగణలోకి తీసుకుంటారు. ఉద్యోగం లేదా శాలరీ స్లిప్స్ లేనివారికి లోన్స్ జారీచేసేందుకు రుణదాతలు సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి.

తిరిగి పుంజుకుంటున్న రూపాయి..

ఒక్క రోజే 97 పైసలు జంప్



గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒత్తిడిని ఎదుర్కొన్న భారత రూపాయి, ఎట్టకేలకు తిరిగి పుంజుకుంది. అమెరికన్ డాలర్ విలువ స్వల్పంగా బలహీనపడటం, దేశీయ మార్కెట్లలోకి పెట్టుబడులు తిరిగి రావడంతో రూపాయి మారకం విలువ ఒక్క రోజే 97 పైసలు బలపడింది. దీనితో ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89.27 వద్ద కొనసాగుతోంది. ఈ రికవరీ ఎగుమతిదారులు, దిగుమతి దారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. అమెరికా ఆర్థిక విధానాల్లో మార్పులు. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా మారడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొద్ది నెలలుగా రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్ట స్థాయిలకు పడిపోయి ఆందోళన కలిగించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెలలోనే రూపాయి విలువ తొలిసారిగా రూ. 91 మార్కును దాటి 91.14 వద్ద ఆల్‌టైమ్‌లో రికార్డును తాకింది. అమెరికా విధించిన 50 శాతం దిగుమతి సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ పెట్టుబడిదారుల ఉపసం హరణ రూపాయిని పాతాళానికి నెట్టాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయానుకూలంగా జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించడం, తాజాగా డాలర్ ఇండెక్స్ తగ్గడంతో రూపాయి మళ్ళీ 90 మార్కు దిగువకు చేరి బలమైన స్థితిలోకి రావడం విశేషం.

2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న నవీ ముంబయి విమానాశ్రయం సహా తమ ఎనిమిది విమానాశ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్(ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు. వచ్చే ఏడాది నవీ ముంబయి విమానాశ్రయం వల్ల ఈ సంఖ్య 12 కోట్లకు చేరుతుంద'ని చెప్పుకొచ్చాయి. ప్రస్తుతం ఏఏహెచ్ఎల్ చేతిలో ముంబయి, అహ్మదాబాద్, తిరువనంతపురం, జైపుర్, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు విమానాశ్రయాలున్నాయి. ఈ ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఈ నెల 25న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించనుంది.

ఏడాదికి ఒకేసారి..

టోల్ ఛార్జీ రూ.15 మాత్రమే



జాతీయ రహదారులపై ప్రయణించే ప్రైవేట్ వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం వార్షిక పాస్‌లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చాలా తక్కువ ధరకే ఎక్కువ సార్లు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం కల్పిస్తోంది.వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్‌లకు భారీ స్పందన లభించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా వెల్లడించారు. వాహనదారులు పెద్ద సంఖ్యలో వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లను ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. టోల్ గేట్ల వద్ద అధిక ఛార్జీలను తగ్గించుకునేందుకు వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లు ఎంతగానో ఉ పయోగపడతాయన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలోనే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాసులను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నాలుగు నెలల కాలంలోనే 40 లక్షల వార్షిక ఫాస్టా ట్యాగ్ పాస్‌లు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కర తెలిపారు. 2026 నాటికల్లా దేశ వ్యాప్తంగా ఆటో మేటిక్ టోల్ కలెక్షన్ పద్ధతి అమలు కానున్నట్లు తెలిపారు. టోల్ ఛార్జీ కేవలం రూ. 15 పడుతోందని, చాలా తక్కువ ధరకే ప్రైవేట్ వాహనదారులు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం లభిస్తుందన్నారు. వార్షిక టోల్ పాస్ కింద ఒకేసారి రూ. 3000 చెల్లిస్తే సరిపోతుంది. ఏడాది మొత్తం ఉపయోగించుకోవచ్చు.

ఇన్‌స్టాగ్రామ్ వాడేవారికి అలర్ట్..అమలులోకి కొత్త రూల్!

ఇన్‌స్టాగ్రామ్ వాడే వాళ్లకు బిగ్ అలర్ట్.

తాజాగా కొత్త రూల్స్ తీసుకువచ్చింది ఇన్‌స్టాగ్రామ్. హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.

అనవసర హ్యాష్ ట్యాగ్స్ వాడకుండా ఆ కంటెంట్ కు సంబంధించిన వాటిని మాత్రమే వాడాలని పేర్కొంది. 2011లో హ్యాష్ ట్యాగ్స్ ప్రవేశపెట్టింది ఇన్‌స్టాగ్రామ్. అప్పటి నుంచి ఎడాపెడా హ్యాష్ ట్యాగ్స్ వాడేస్తున్నారు కంటెంట్ క్రియేటర్లు. ఒక పోస్టుకు 30 హ్యాష్ ట్యాగ్స్ కూడా జోడించే అవకాశం కల్పించింది. అయితే ఇప్పుడు దానిపై పరిమితి విధిస్తూ కేవలం 5 మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది ఇన్‌స్టాగ్రామ్.

హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.



సిక్స్డ్ సెవన్ ఇయర్ గురించి తెలుసా..?

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మిమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్క్రిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు.ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు.ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మిమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మిమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి.మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట.అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ!జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది.స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ధనుష్ మూవీలోకి సారా!



సినీ వైకుంఠపాళిలో ఎవరిని ఎప్పుడు ఏ పాము కాటేస్తుందో... ఏ నిచ్చెన ఎవరిని పైకి తీసుకెళుతుందో ఊహించడం కష్టం. కెరీర్ హాయిగా, జాలీగా సాగిపోతోందని అనుకునేంతలో కొన్ని అవకాశాలు చేజారిపోతుంటాయి. నిస్తేజంగా ఉన్న కొందరిని ఊహించని కొన్ని విజయాలు... హఠాత్తుగా నిచ్చెనలు ఎక్కించేస్తు ంటాయి. ప్రస్తుతం రుక్మిణీ వసంత్, సారా అర్జున్ విషయంలో అదే జరుగుతోంది. 'కాంతార 2' సినిమాతో గొప్ప విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది రుక్మిణీ వసంత్. ఇప్పుడు ఆమె కెరీర్ గ్రాఫ్ బాగుంది. ఎన్టీఆర్, నీల్ మూవీలోనూ రుక్మిణీ వసంత్ నాయికగా చేస్తోంది. అయితే... ఆ క్రేజీ ప్రాజెక్టే... ఇప్పుడు ఆమె పాలిట శాపంగా మారిపోయింది. పలుమార్లు ఈ సినిమా షెడ్యూల్స్ పోస్ట్ పోన్ అయ్యాయి. దాంతో ఆర్టిస్టుల డేట్స్‌ను సెట్ చేసుకోవడం మేకర్స్‌కు పెద్ద కష్టంగా మారిపోయింది. ఇలాంటి సమయంలో ఓ కీలకమైన పాత్రను రుక్మిణీ వసంత్ చేజార్చుకోవాల్సి వచ్చింది. ప్రముఖ తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం 'కర' మూవీ చేస్తున్నాడు. ఇది ఏప్రిల్ 30న విడుదల కాబోతోంది. అలానే దీనితో పాటు తమిళరాసన్ పచ్చముత్తు దర్శకత్వంలోనూ ధనుష్ ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇందులో రుక్మిణీ వసంత్‌ను హీరోయిన్‌గా తీసుకున్నారు.

కానీ ఇప్పుడు ఆమె డేట్స్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో... ఆ స్థానంలోకి సారా అర్జున్ వస్తున్నట్టు తెలుస్తోంది. నిజానికి సారా అర్జున్ తమిళ ప్రేక్షకులకు సుపరిచితమే. బాలనటిగా ఆమె పలు తమిళ చిత్రాలలో నటించి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలానే యవ్వన ప్రాయంలోకి అడుగు పెడుతున్న తరుణంలో మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లోనూ నటించింది. అయితే... 'ధరుంధర్' మూవీతో సారా అర్జున్ రేంజ్ అమాంతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా 'ధురంధర్' ఫ్రాంచైజ్ చిత్రాలు రెండు కలిసి మూడువేల కోట్ల గ్రాస్‌ను సాధించడం చిన్న విషయం కాదు. ఆ సినిమాలలో నటించిన సారా... ఇప్పుడు ధనుష్ సరసన నటించడం అంటే... ఖచ్చితంగా ఆ ప్రాజెక్ట్ రేంజ్ పెరుగుతుంది. అయితే... దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

అల్లు అర్జున్- ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్..

ఎదురుచూపులు తప్పవా?





ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎక్కడ చూసినా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రాబోయే చిత్రాల గురించే చర్చ జరుగుతోంది. 'పుష్ప 2' సృష్టించిన ప్రభంజనం తర్వాత, బన్నీ తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'రాకా' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ అయినప్పటి నుంచే సోషల్ మీడియాలో దీనిపై రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. అట్లీ మార్క్ మాస్ ఎలిమెంట్స్, బన్నీ స్టైలిష్ యాక్షన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందే ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడటం విశేషం. ఇదిలా ఉంటే, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ప్రశాంత్ నీల్-అల్లు అర్జున్ కాంబినేషన్ పట్టాలెక్కడానికి మరికొంత కాలం వేచి చూడాల్సిందేనని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి తన తదుపరి భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రాబోతుండటంతో నీల్ పూర్తి సమయాన్ని దీనికే కేటాయించాల్సి వస్తోంది. తన పనితీరులో ఎక్కడా రాజీపడని నీల్, 'ఎన్టీఆర్‌నీల్' ప్రాజెక్ట్ రెండు భాగాలను పూర్తి చేసిన తర్వాతే ఇతర సినిమాలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఈ షెడ్యూల్ సంక్లిష్టత కారణంగానే బన్నీతో ఆయన చేయబోయే సినిమా కొంత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. మరోవైపు అల్లు అర్జున్ కాల్ షీట్లు కూడా పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 'రాకా' సినిమాపై దృష్టి సారించిన ఐకాన్ స్టార్, అది పూర్తయిన వెంటనే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తన 23వ చిత్రాన్ని ప్రారంభించాల్సి ఉంది.

లోకేష్‌తన సినిమాటిక్ యూనివర్స్‌తో ఇప్పటికే సంచలనం సృష్టించిన నేపథ్యంలో, బన్నీతో ఆయన చేసే సినిమా ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి అందరిలోనూ ఉంది. అట్లీ, లోకేష్ వంటి స్టార్ డైరెక్టర్లతో వరుసగా పని చేయాల్సి ఉండటంతో, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కోసం సమయం సర్దుబాటు చేయడం బన్నీకి కూడా సవాలుగా మారింది. ఈ ఇద్దరు స్టార్స్ తమ ముందున్న బాధ్యత లను పూర్తి చేసే వరకు ఈ క్రేజీ కాంబో సెట్స్‌పైకి వెళ్లడం కష్టమే. అల్లు అర్జున్, ప్రశాంత్ నీల్‌కలయికలో సినిమా అంటే..అది కేవలం ఒక ప్రాంతీయ చిత్రంలా కాకుండా, భారతీయ చలనచిత్ర స్థాయిని పెంచేలా ఉంటుందనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు.

సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ



టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈక్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

సినిమా

రెమ్యునరేషన్ లేకుండా సినిమా



సినిమా కళాత్మక వ్యాపారం. ఇక్కడ తారలు తమ ఇమేజ్‌ను బట్టి పారితోషికాల్ని డిమాండ్ చేస్తుంటారు. ఇక అగ్ర తారలైతే రెమ్యునరేషన్ విషయంలో ఏమాత్రం రాజీపడరు. కానీ ఈ ధోరణికి భిన్నంగా అగ్ర కథానాయిక తమన్నా 'ఓ రోమియో' అనే హిందీ సినిమాలో అతిథి పాత్రలో నటించినందుకుగాను ఎలాంటి పారితోషికాన్ని తీసుకోలేదట. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షాహిద్‌కపూర్, త్రిప్తి డిమ్రి జంటగా నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల సందర్భంగా దర్శకుడు విశాల్ భరద్వాజ్ రెమ్యునరేషన్ల అంశం గురించి మాట్లాడారు. కథానాయిక తమన్నా, 12th ఫెయిల్' ఫేమ్ విక్రాంత్ మస్సే ఈ సినిమాలో అతిథి పాత్రల్లో నటించారని, తనతో ఉన్న స్నేహసంబంధాలతో పాటు ఓ మంచి కథకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారిద్దరూ పైసా పారితోషికాన్ని తీసుకోకుండానే నటించారని, ఈ రోజుల్లో అంతటి ఉదార స్వభావం ఉన్న వారు అరుదని ప్రశంసించారు.

గెస్ట్‌రోల్ కోసం కొన్ని రోజులే కేటాయించినా.. ఇప్పుడున్న వ్యాపార దృక్కోణంలో ఉచితంగా నటించడం గొప్ప విషయమని బాలీవుడ్ వర్గాలంటున్నాయి. గత ఏడాది వచ్చిన 'ఓదెల-2' తర్వాత తెలుగులో తమన్నా మరే చిత్రానికి సైన్ చేయలేదు.

క్రేజీ సీక్వెల్ 'ఆవేశం 2'

పుష్ప యాక్టర్ ఫహద్ ఫాసిల్ ఏం చెప్పాడంటే..?



తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న మాలీవుడ్ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు ఫహద్ ఫాసిల్. ఈ క్రేజీ యాక్టర్ నటించిన మాలీవుడ్ యాక్షన్ కామెడీ డ్రామా ఆవేశం.రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్ట్ చేశాడు. సుమారు రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండ(స్టీగా నిలిచింది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్ పోషించిన రంగ పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.కాగా ఈ క్రేజీ చిత్రానికి సీక్వెల్ రాబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. తాజాగా ఓ ఈవెంట్‌లో సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చాడు ఫహద్ ఫాసిల్. ఆవేశం 2 ఉంటుందని అధికారికంగా ప్రకటించాడు. సీక్వెల్ 2027 లేదా 2028లో మొదలు కానుందని కూడా క్లారిటీ ఇచ్చాడు. డైరెక్టర్ జీతూ మాధవన్ సూర్యతో చేస్తున్న తన తొలి తమిళ చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీతోపాటు ఫహద్ ఫాసిల్ కమిట్ మెంట్స్ పూర్తయిన తర్వాత ఆవేశం 2 సెట్స్‌పైకి వెళ్లనుందట. మొత్తానికి పుష్ప యాక్టర్ అభిమానులు, మూవీ లవర్స్‌కు ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి.ఓ వైపు ఫహద్ ఫాసిల్ అండ్ టీం కామిక్ టైమింగ్.. మరో యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే ఆవేశం చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న ఆవేశం 2 అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఆవేశం చిత్రాన్ని ఫహద్ ఫాసిల్-నజ్రియా నజీమ్, అన్వర్ రషీద్ సంయుక్తంగా నిర్మించారు.

ఏడేళ్ల తర్వాత... మళ్లీ వస్తున్న 'మడోన్నా'



పాప్ సంగీత ప్రపంచానికి రాణిగా పేరుగాంచిన మడోన్నా.. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సంగీత ప్రియులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. 67 ఏళ్ల ఈ సింగర్, తన 15వ స్టూడియో ఆల్బమ్‌కు సంబంధించిన వివరాలను మరో రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. 2019లో వచ్చిన 'మేడమ్ ఎక్స్' తర్వాత మడోన్నా నుంచి వస్తున్న ఆల్బమ్ ఇదే కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఆల్బమ్‌ను మడోన్నా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఆమె ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. 2023లో సెప్సిస్‌తో ప్రాణాపాయం నుంచి బయటపడగా, ఆ తర్వాత ఏడాది తన సోదరుడు క్రిస్టోఫర్‌ను కోల్పోయారు. ఈ అనుభవాలన్నీ ఆమె కొత్త ఆల్బమ్‌లో ప్రతిబింబిస్తాయని తెలుస్తోంది. 2005లో తనకు బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన 'కన్ఫెషన్స్ ఆన్ ఏ డ్యాన్స్ ఫ్లోర్' ఆల్బమ్ ప్రొడ్యూసర్ స్టువర్ట్ ప్రైస్‌తో మడోన్నా మళ్లీ పనిచేస్తున్నారు. ఇది ఆల్బమ్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. మరోవైపు, ఈ ఆల్బమ్‌లో పాప్ స్టార్ బ్రిట్నీ స్పియర్స్‌తో కలిసి పనిచేసేందుకు మడోన్నా ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సుమారు 23 ఏళ్ల క్రితం 'మీ ఎగైనెస్ట్ ది మ్యూజిక్' పాటతో వీరిద్దరూ సంచలనం సృష్టించారు. బ్రిట్నీ ఒక అద్భుతమైన కళాకారిణి అని, ఆమెతో కలిసి పనిచేయడానికి మడోన్నా ఆసక్తిగా ఉన్నారని బ్రిట్నీ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com